నమూనా ఎన్నికలు

దండేపల్లి, ఆగస్టు 9 : తాళ్లపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నమూనా ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల తీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులే ఎన్నికల అధికారులుగా వ్యవహరించి, నామినేషన్ల స్వీకరణ మొదలు ఓటింగ్, కౌంటింగ్ నిర్వహించారు. హెచ్ఎం సుదర్శన్, పీడీ రోజీ వరకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జన్నారం, ఆగస్టు 9 : నేతకానిలకు ప్రత్యేక కార్పొషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపెల్లి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం మాట్లాడారు. నాయకులు ప్రభుదాస్, గంగాధర్, ఉమ్మడి జిల్లా నాయకుడు దుర్గం శంకర్, మండలాధ్యక్షుడు రత్నం లక్ష్మణ్, మల్లేశ్, అమృతరావు, నందయ్య, లక్ష్మణ్, స్వామి, మహేందర్, ప్రేమ్‌కుమార్, మాణిక్యం పాల్గొన్నారు.

స్థలం పరిశీలన

హాజీపూర్, ఆగస్టు 9 : సబ్బెపల్లి శివారులోని సర్వే నంబర్ 405లో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు మంచిర్యాల ఆర్డీవో రాములు స్థలాన్ని పరిశీలించారు. ఆ స్థలానికి సంబంధించిన వివరాలను డీటీ హరితను అడిగి తెలుసుకున్నారు. ఆర్ఐ ప్రభు తదితరులున్నారు.

రెబ్బెన : ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును సన్మానిస్తున్న నాయకులు

కెరమెరి : కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేస్తున్న భీం మనువడు సోనేరావ్, ఆదివాసీ నాయకులు

జైనూర్ మండల కేంద్రంలో ర్యాలీ తీస్తున్న ఆదివాసులు

దండేపల్లి : తాళ్లపేటలో ర్యాలీ తీస్తున్న నాయక్‌పోడ్ ఆదివాసులు

ఘనంగా ఆదివాసీ దినోత్సవం

మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని చోట్లా ఆదివాసీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా కుమ్రం భీం విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీలు తీశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. ఆదివాసులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.

- దండేపల్లి/జన్నారం/తాండూర్/లక్షెట్టిపేట/చెన్నూర్/చింతలమానేపల్లి/జైనూర్/వాంకిడి/దహెగాం/సిర్పూర్(టీ)/కౌటాల/బెజ్జూర్/కెరమెరి/కాసిపేట/పెంచికల్‌పేట్/రెబ్బెన, ఆగస్టు 9

- దండేపల్లి మండలం తాళ్లపేటలో రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఆయా చోట్ల రాయిసెంటర్ జిల్లా అధ్యక్షుడు పెంద్రం రాంపటేల్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు జంగు, ఆదివాసీ సేన మండల కన్వీనర్ ఆత్రం జలపతి, పద్మజ్‌పురికాకో దేవస్థాన చైర్మన్ కుడిమెత సోము, పెంద్రం శ్రీను, అడాయి కాంతారావు, లచ్చుపటేల్, దాము, కొమ్రం లింగారావు, రాజయ్య పాల్గొన్నారు.
- జన్నారం మండలం తిమ్మాపూర్ నుంచి ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ వేడుకలకు తరలివెళ్లారు. కార్యక్రమాల్లో తిమాపూర్ మాజీ సర్పంచ్ జాడి గంగాదర్, మల్లయ్య, అదివాసులు పాల్గొన్నారు.
- తాండూర్ ఐబీ చౌరస్తాలో ఆదివాసులు జాతీయ రహదారిపై సాంప్రదాయ నృత్యాలు చేస్తూ, కిష్టంపేట వరకు ర్యాలీ తీశారు. ఆదివాసీ సంఘం నాయకులు బుర్రి శ్రీనివాస్, మండిగ రవీందర్, రెడ్డి సమ్మయ్య, కుర్సెంగ బాబురావ్, యాపల సమ్మయ్య, గావిడె మల్లేశ్, ఎరుగటి రమేశ్, రెబ్బెన రాంచందర్, గడ్డం మణికుమార్, బుర్స రమేశ్, పాయం సత్యనారాయణ, బోగారపు సంతోష్, బర్ల వనజ, చింతపురి దుర్గుబాయి, ఆదివాసీ సంఘం, అనుబంధ సంఘాల నాయకులు, కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.
- లక్షెట్టిపేట పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల మాజీ అధ్యక్షుడు దొంత నర్సయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు బిరుదుల సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి అల్లంపల్లి రమేశ్, భైరం శ్రీనివాస్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.
- చెన్నూర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పలు ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసులు పాల్గొన్నారు.
- చింతలమానేపల్లి మండల కేంద్రంతో పాటు, బాలాజీ అనుకోడ, కేతిని, దిందా, గూడెం, అంబగట్ట, కోర్సిని, బాబాపూర్, బాసాగర్, డబ్బా, రణవెల్లి, కోయపెల్లి, కర్జెల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆదివాసీ సంఘాల నాయకులు, కులస్తులు, యువకులు, పెద్దలు పెద్దలు పాల్గొన్నారు.
- జైనూర్ మండల కేంద్రంలో జైనూర్, సిర్పూర్(యూ), లింగాపూర్ మండలాల ఆదివాసులు ఘనంగా నిర్వహించారు. గోండి ధర్మ కోయ పున్నెం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆత్రం ఆనంద్‌రావ్, ఆదివాసీ ఐకాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనక యాదవరావ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మెస్రం ఆంబాజీరావ్, సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్, లింగాపూర్, సిర్పూర్(యూ) మండలాల బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఆత్రం అనిల్, తొడసం ధర్మారావ్, మాజీ సర్పంచులు మడావి భీంరావ్, కుమ్ర భగవంత్‌రావ్, మెస్రం రాహుల్, నాగోరావ్, సిర్పూర్(యూ) మాజీ ఎంపీపీ ఆత్రం ప్రకాశ్, నాయకులు విశ్వంబర్ పటేల్, కొడప ప్రకాశ్, హోమేశ్, రాంజీ, గణపత్, అక్బర్‌షావ్, శేషనారాయణ్, సార్‌మేడీలు పాల్గొన్నారు.
- వాంకిడి మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో కొలాం సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం జల్పత్ రావ్, ఆత్రం రాము, ధర్ము, జైతు, భీంరావ్, ఆదివాసీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.
- దహెగాం మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో సంఘ నాయకులు దిగడ బక్కయ్య, ఎడ్ల మమత తదితరులు పాల్గొన్నారు.
- సిర్పూర్(టీ) మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ఆదివాసీ నాయకులు గంట గోపాల్, తలండి ప్రవీణ్, సిడాం భీంరావ్, కుమ్రం నందారాం, మడావి వెంకటేశ్, శైలేష్, మాధవ్, అజయ్, సుర్పం అర్జు తదితరులు పాల్గొన్నారు.
- కౌటాలలో నిర్వహించిన వేడుకల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య, జడ్పీ మాజీ చైర్మన్ సిడాం గణపతి, మాజీ ఎంపీపీ విశ్వనాథ్, మాజీ సర్పంచులు బ్రహ్మయ్య, మౌనిష్, నాగయ్య, సంఘం నాయకులు డబ్బా బాపు, మెర్పెల్లి సదాశివ్, పోశం, తిరుపతి, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
- బెజ్జూర్ మండలం కేంద్రంలో ఆట జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మిణ్, సహకార చైర్మన్ ఓం ప్రకాశ్, మాజీ జడ్పీటీసీ పంద్రం పుష్పలత, ఆదివాసీ మండలాధ్యక్షుడు సకారం, ప్రధాన కార్యదర్శి కోరెత తిరుపతి, ఉపధ్యాయ నాయకులు భిక్షమయ్య, వెంకటేశ్వర్లు, తిరుపతి, రమేశ్, రాములు, భుజంగరావ్, నాయకులు జావిద్ అలీ, హకీం, రాజారాం, లాలయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.
- కెరమెరి, సాకడ, హట్టి, జోడేఘాట్‌లో కుమ్రం భీం, కుమ్రం సూరు విగ్రహాల వద్ద నివాళులర్పించారు. భీం విగ్రహం, సమాధి వద్ద ఆయన మనువడు కుమ్రం సోనేరావ్ ప్రత్యేక పూజలు చేశారు. భీం ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పెందోర్ రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీలు ఆత్రం లక్ష్మన్‌రావ్, దుర్పతాబాయి, మాజీ వైస్ ఎంపీపీ సయ్యద్ అబూల్ కలాం, మ్యూజియం అసిస్టెంట్ క్యూరేటర్ దుందేరావ్, ఆదివాసీ నాయకులు కుమ్రం భీంరావ్, కోవ విజయ్ కుమార్, పెందోర్ జల్పత్‌రావ్, కోవ ఇందిరా, రఘునాథ్, కనక ప్రభాకర్, రాయిసిడాం జంగు, కుసుంరావ్, కుర్సెంగా దందురావ్, జగన్నాథ్‌రావ్, ఆత్రం చందన్‌షా, కుర్సేంగా మారు, సెడ్మాకి తుకారాం తదితరులు పాల్గొన్నారు.
- కాసిపేట మండల కేంద్రంతో పాటు, సాలేగూడ, దేవాపూర్, రొట్టెపల్లి, కొండాపూర్ యాప తదితర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆదివాసీ సంఘాల నాయకులు ఆడె జంగు, వెడ్మ కిషన్, పెంద్రం హన్మంతు, ఆత్రం జంగు, సంద్ర భూమయ్య, ఆదివాసీ సేన మండలాధ్యక్షుడు మడావి వెంకటేశ్, గౌరవ అధ్యక్షుడు మడావి గంగారాం, ఉపాధ్యక్షుడు పెంద్రం శంకర్, పెంద్రం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సిడాం గణపతి, సెడ్మాకి రాధా తదితరులు పాల్గొన్నారు.
- పెంచికల్‌పేట్ మండలం జిల్లేడులో కుమ్రం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎస్ఐ కొమురయ్య, మండల కేంద్రంలో టీజీబీ మేనేజర్ రామకృష్ణ, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు మధుకర్, జిల్లా ఆదివాసీ ప్రధాన కార్యదర్శి అశోక్, ఆదివాసీ మండలాధ్యక్షుడు సక్కారాం, గ్రామ అధ్యక్షుడు మధుకర్, మాజీ సర్పంచ్ భుజంగరావ్, నాయకులు లాలయ్య, లక్ష్మయ్య, భాస్కర్, శ్రీనివాస్, బాపు, బాపన్న, గురుదాస్, శ్రీనివాస్, ప్రభాకర్, సత్తయ్య పాల్గొన్నారు.
- రెబ్బెన మండలం ఇందిరానగర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కోలావార్ సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి పోశమల్లు, గౌరవ అధ్యక్షుడు టేకం భీమయ్య, నాయకులు కొడిపె వెంకటేశ్, ఎర్గటి రామన్న, సంతోశ్, విలాస్, భీంరావ్ పాల్గొన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వు లతో పాటు పలువురు ఉన్నారు. గోలేటి జీపీ పరిధి మన్నెగూడ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం మహేశ్ విద్యార్థులకు చిత్రలేఖనం, తదతర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సన్మానం..

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును బీఆర్ఎస్ రెబ్బెన మండల నాయకుల ఆధ్వర్యంలో సన్మానించినట్లు మాజీ ఎంపీపీ జుమ్మిడి సౌందర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పోటు సుమలత, బుర్స పోశమల్లు, మాజీ ఉపసర్పంచ్ బొమ్మినేని శ్రీధర్, కొడిపె వెంకటేశ్, నాయకులు వినోద్‌జైస్వాల్, జుమ్మిడి అనందరావు, దుర్గం భరద్వాజ్, అన్నపూర్ణ మురళీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్ : ర్యాలీ తీస్తున్న ఆదివాసులు

పెంచికల్‌పేట : నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఆదివాసులు


సిర్పూర్(టీ) : నివాళులర్పిస్తున్న ఆదివాసులు

సీసీసీ నస్పూర్ : నస్పూర్ గోదావరికాలనీ పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

ఆలయాల్లో పంచమి వేడుకలు

నమస్తే నెట్‌వర్క్, ఆగస్టు 9 : మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో శుక్రవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాల వద్ద పుట్టల్లో మహిళలు పాలు పోసి, ప్రత్యేక పూజలు చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీ పోచమ్మ ఆలయం, గౌతమీనగర్, హైటెక్‌సిటీ, ఏసీసీ, హమాలివాడ కట్టమైసమ్మ, ఎన్టీఆర్ నగర్, రాంనగర్, ఎల్ఐసీ కాలనీ, కాలేజ్‌రోడ్డు.., సీసీసీ, సంఘమల్లయ్యపల్లె, విలేజ్‌శ్రీరాంపూర్, విలేజ్‌నస్పూర్, గోదావరికాలనీ షిర్కె, నాగార్జునకాలనీ కాశీ విశ్వేశ్వర స్వామి.., జన్నారం మండల కేంద్రంలోని సాయిబాబా, శ్రీ వేంకటేశ్వర.., శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-6 కాలనీ శివాలయం, కొత్త రోడ్ ఆంజనేయాలయం, ఆర్కే-8 కాలనీలోని గణేశ్, శ్రీరాంపూర్ కాలనీ ఆంజనేయ స్వామి.. రెబ్బెన మండలంలోని ఇందిరానగర్ శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ మహాకాళీ.., కాగజ్‌నగర్ పట్టణం కాపువాడలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి.., మందమర్రి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర, శ్రీహరిహర, పాలచెట్టు ఏరియాలోని శ్రీపంచముఖి ఆంజనేయస్వామి, యాపల్ ఏరియాలోని శివాలయం, శ్రీ కోదండరామాలయం, సాయిబాబ, మూడోజోన్‌లోని శ్రీసీతారామాలయం.. ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కెస్లాపూర్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలోని నాగేశ్వర స్వామి ఆలయంలో గల పుట్ట వద్ద ఎమ్మెల్యే కోవ లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. దండేపల్లి, తాండూర్, చెన్నూర్, దహెగాం, చింతలమానేపల్లి, వాంకిడి, కన్నెపల్లి, సిర్పూర్(టీ), కౌటాల, కెరమెరి మండలాల్లో పుట్టల వద్ద భక్తుల సందడి కనిపించింది.

ఆసిఫాబాద్ టౌన్ : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి దంపతులు

ముగిసిన స్వచ్ఛదనం-పచ్చదనం

నస్పూర్/హాజీపూర్/తాండూర్/జన్నారం/హాజీపూర్/మంచిర్యాల టౌన్/దండేపల్లి/బెల్లంపల్లి/కోటపల్లి/శ్రీరాంపూర్/పెంచికల్‌పేట్/వాంకిడి/ఆసిఫాబాద్ టౌన్/వేమనపల్లి/కన్నెపల్లి/కాగజ్‌నగర్/సిర్పూర్(టీ), ఆగస్టు 9 : జిల్లాలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా అన్ని చోట్ల విద్యార్థులు, అధికారులు ర్యాలీలు తీశారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో కలెక్టర్ దీపక్‌కుమార్‌తో కలిసి మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి, రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి అధికారులతో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ నిర్వహణ మంచిర్యాల జిల్లాలో విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. డీఆరీడవో కిషన్, జడ్పీసీఈవో గణపతి పాల్గొన్నారు. హాజీపూర్ మండలం రాపల్లిలో నిర్వహించిన వన మహోత్సవంలో ప్రత్యేక అధికారి, రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి మొక్కలు నాటారు. అనంతరం గుడిపేట సెగ్రిగేషన్ షెడ్, నర్సరీలను సందర్శించి, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. చేశారు. అలాగే రాపల్లిలో ఎంపీడీవో మధుసూదన్ పాల్గొని, మొక్కలు నాటారు. మండల కేంద్రంలో కార్యదర్శి నాగరాజు ఇంటింటా మొక్కలను పంపిణీ చేశారు. తాండూర్ కేజీబీవీలో ప్రత్యేకాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాయతీ, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి డీఆర్డీవో శ్రమదానం చేశారు. జన్నారం మండల కేంద్రంలో, ఇందన్‌పెల్లిలో రేంజ్ ఆఫీసర్లు సుష్మారావు, హఫీసొద్దీన్ విద్యార్థులతో ర్యాలీ తీశారు. అవగాహన కల్పించారు. పాతమంచిర్యాలలోని కొండపోచమ్మరోడ్‌లో స్థానికులతో కలిసి మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య మొక్కలు నాటారు. దండేపల్లి మండలంలో అధికారులు విద్యార్థులతో ర్యాలీలు తీశారు. బెల్లంపల్లి పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మున్సిపల్ చైర్మపర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు గుజ్జ రవి, గెల్లి రాజలింగు, నెల్లి శ్రీలత మొక్కలు నాటారు. హనుమాన్‌బస్తీ 31వ వార్డులో ప్రజలను అవగాహన కల్పించారు. ఇంటింటా మొక్కలు పంపిణీ చేశారు. కోటపల్లి మండలం రాంపూర్, కొల్లూరు, లక్ష్మీపూర్, వెలమపల్లి, రాపనపల్లి గ్రామాల్లో ప్రత్యేకాధికారి వినోద్ కుమార్ పర్యటించారు. మొక్కలు నాటారు. శ్రీరాంపూర్ ఏరియా స్టోర్‌లో ఆవరణలో ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్, ఎస్వోటూ జీఎం సత్యనారాయణ ఒక చెట్టు అమ్మ పేరు అనే నినాదంతో వన మహోత్సవం నిర్వహించారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధి 6, 17వ వార్డులు ఆర్కే 8 కాలనీ, ఆర్కే-6 గుడిసెల్లో కమిషనర్ సతీశ్, చైర్మన్ సుర్మిల్ల వేణు, కౌన్సిలర్లు పూదరి కుమార్, మేకల దాసు అవగాహన ర్యాలీ తీశారు. పెంచికల్‌పేట్ కేజీబీవీలో విద్యార్థులు, ఎస్వో కవిత, డీఆర్వో జమీల్ అహ్మద్‌తో ఎస్ఐ కొమురయ్య మొక్కలు నాటారు. వాంకిడి మండల కేంద్రలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో అధికారులు పిచ్చి మొక్కలు తొలగించారు. ఆసిఫాబాద్ మండలం గుండి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు జాబరి అరుణ, సెండే దత్తు, జాబరి రవీందర్, విశ్వనాథ్, కమలాకర్, రాజయ్య, సత్తయ్య, నర్సయ్య మొక్కలు నాటారు. వేమనపల్లి మండలం నాగారంలో మండలప్రత్యేకాధికారి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కన్నెపల్లిలో ఇన్‌చార్జి ఎంపీడీవో గంగామోహన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని లారీ చౌరస్తా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కాగజ్‌నగర్ ఎఫ్ఆర్వో దేవాదాస్ మొక్కలు నాటారు. సిర్పూర్(టీ) సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో ఎంపీడీవో సత్యనారాయణ మొక్కలు నాటారు.

హాజీపూర్ : రాపల్లిలో మొక్కనాటిన రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, కలెక్టర్ కుమార్ దీపక్

డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

బెల్లంపల్లి, ఆగస్టు 9 : పట్టణంలోని 16వ వార్డు కాంట్రాక్టర్ బస్తీలో మురుగు కాలువ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని బస్తీవాసులు కోరారు. ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ జక్కుల శ్వేతకు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. నాయకులు రేగుంట రాజలింగు, కత్తి శ్రీనివాస్, బస్తీవాసులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

తాండూర్, ఆగస్టు 9 : తాండూర్ మండలం బోయపల్లి యూపీఎస్ పాఠశాలలో శుక్రవారం పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాసాడి శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టె శంకర్ సభ్యత్వ నమోదు చేపట్టారు. పాఠశాల ఆవరణలో బోయపల్లి మాజీ ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కిరణ్మయితో కలిసి మొక్కలు నాటారు.

ప్రధాన రహదారి నిర్మించాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 9 : నస్పూర్ మున్సిపాలిటీ పరిధి 17వ వార్డు ఆర్కే-6 గుడిసెల్లో రోడ్డు చెడిపోయిందని, ప్రధాన రహదారి నిర్మించాలని కోరుతూ శుక్రవారం కమిషనర్ సతీశ్, చైర్మన్ సుర్మిల్ల వేణుకు కౌన్సిలర్ మేకల దాసు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు పూజారి రామన్న, కే శ్రీనివాస్, మహేశ్, బోగె సుదర్శన్, వెంకన్న, నర్సింగ్, శివ పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

లక్షెట్టిపేట, ఆగస్టు 9 : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ రమాకల్యాణి విద్యార్థులను సూచించారు. డ్రై డే డ్రై డే సందర్భంగా పాఠశాల ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. వార్డు ఆఫీసర్ తాటికొండ రాజయ్య, రాందేని వెంకటేశ్, వినోద్‌కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

పెంచికల్‌పేట్, ఆగస్టు 9 : జిల్లెడ గ్రామానికి చెందిన దుర్గం సుధాకర్‌కు మంజూరైన రూ.22,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును బీజేపీ నాయకులు శుక్రవారం అందజేశారు. మండలాధ్యక్షుడు మధుకర్, యువ మోర్చా అధ్యక్షుడు పాలె సంతోష్, మండల ఉపాధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు పల్లెం పురుషోత్తం, బొట్టుపల్లి హరీశ్, లాలయ్య పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

తాండూర్, ఆగస్టు 9 : మండలంలోని మాదారం టౌన్‌షిప్ రాజీవ్‌నగర్ కాలనీలో రాదండి లక్ష్మి ఇల్లు శుక్రవారం అగ్ని ప్రమాదం సంభవించి సిలిండర్ పేలడంతో పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.లక్ష నగదుతో పాటు, బంగారు ఆభరణాలు, బీరువా, కూలర్, సామగ్రి, నిత్యావసర సరుకులు కాలిపోయాయని బాధితురాలు వాపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. ఇంటికి మంటలు వ్యాపించడంతో స్థానికులు గమనించి, బిందెలు, బకెట్లతో నీళ్లు చల్లి మంటలార్పేందుకు ప్రయత్నాలు చేశారు. అయినా అప్పటికే నష్టం జరిగిపోయింది. బెల్లంపల్లి ఫైర్ స్టేషన్‌కు స్థానికులు సమాచారం అందిచగా, సిబ్బంది వచ్చి, పూర్తిగా మంటలను ఆర్పివేశారు. మాదారం ఎస్ఐ సౌజన్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో అనిల్‌కుమార్, కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, నాయకులు గట్టు మురళీధర్‌రావు, సాలిగామ భానయ్య, కార్యదర్శి సౌందర్య ఇంటిని సందర్శించారు. బాధితురాలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీరువా, కూలర్, మంచాలు, నిత్యావసర సామగ్రి దగ్ధమయ్యాయి. ప్రభుత్వం ఆదుకోవాలని లక్ష్మి కోరింది. తక్షణ సాయంగా ఎంపీడీవో శ్రీనివాస్ రూ.వెయ్యి, నాయకులు ఆర్థికసాయంతో పాటు, నిత్యావసర సరుకులు అందజేశారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చెన్నూర్, ఆగస్టు 9 : చెన్నూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం 64 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వివేక్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, నాయకులు పాల్గొన్నారు. అలాగే మైనార్టీ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. వసతులను పరిశీలించారు. వసతి, భోజన సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

జైపూర్, ఆగస్టు 9 : మండలంలోని కుందారం పీహెచ్‌సీ భవనాన్ని కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి అనిల్‌కుమార్, వైద్యులు ప్రసాద్, శ్రావ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫయాజ్, ప్రధానకార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మందమర్రి, ఆగస్టు 9 : మందమర్రి పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అలాగే సారంగపల్లి రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. అంతకుముందు బొక్కలగుట్టలో బైక్‌పై పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ నులిగొండ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో భీరయ్య, మున్సిపల్ డీఈ సుమతి, ఇన్‌చార్జి మేనేజర్ కృష్ణప్రసాద్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ ప్రారంభం

సీసీసీ నస్పూర్, ఆగస్టు 9 : నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని చైర్మన్ సుర్మిళ్ల వేణు, కమిషనర్ చిట్యాల సతీష్ ప్రారంభించారు. ఈ ఆధార్ సెంటర్ గతంలో తీగల్‌పహాడ్ పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఇక్కడ బస్తీ దవాఖాన ఏర్పాటు చేయడంతో మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. కౌన్సిలర్ మేకల దాసు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పాలంబాట

కోటపల్లి, ఆగస్టు 9 : విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాల నివారణ కోసం కోటపల్లి విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట నిర్వహించారు. రాంపూర్‌లో అధికారులు రైతులతో మాట్లాడారు. బోరుబావుల మోటర్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని, విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఏఈ